కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్
మల్లంపేట, హైదరాబాద్

పత్రికా ప్రకటన | హైదరాబాద్ | 06 నవంబర్ 2026

ప్రభుత్వ పాఠశాలల్లో 500కి పైగా మార్కులు సాధించిన 43 మంది విద్యార్థులకు రూ. 21.50 లక్షల ఆర్థిక పురస్కారాలు

నవంబర్ 10న నిజాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రదానోత్సవం
పాఠశాల విద్యా డైరెక్టర్ డా॥ ఇ. నవీన్ నికోలస్, ఐ.ఎ.ఎస్. ముఖ్య అతిథిగా హాజరు

హైదరాబాద్, నవంబర్ 6: 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి (ఎస్ఎస్సీ) పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు 500 మరియు అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన **43 మంది** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఒక్కొక్కరికి **రూ. 50,000** చొప్పున, మొత్తం **రూ. 21,50,000** ఆర్థిక పురస్కారాలను అందజేయనుంది. ఈ ప్రదానోత్సవ కార్యక్రమం **నవంబర్ 10, మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు** నిజాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - 1లో జరుగనుంది.

ఈ కార్యక్రమానికి **పాఠశాల విద్యా డైరెక్టర్, రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ (సమగ్ర శిక్ష, తెలంగాణ) డా॥ ఇ. నవీన్ నికోలస్, ఐ.ఎ.ఎస్.** ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పురస్కారాలను అందజేస్తారు. ట్రస్ట్ చైర్మన్ **శ్రీ నరేంద్ర కుమార్ కామరాజు (NKK)** గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది.

విద్యా సంవత్సరం ఆరంభంలోనే ట్రస్ట్ క్రింద పేర్కొన్న ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో ఒక ప్రకటన చేసింది: ఈ ఐదు పాఠశాలల్లో చదివి ఎస్ఎస్సీ పరీక్షల్లో 600కి **500 లేదా అంతకంటే ఎక్కువ** మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికీ **రూ. 50,000** ఆర్థిక సహాయం అందిస్తామని. పరీక్షలు జరగకముందే ఈ ప్రకటనను ఐదు పాఠశాలల ఆవరణలో ప్రదర్శించారు. దరఖాస్తులు అక్కర్లేదు, సిఫారసులు అవసరం లేదు, ఇంటర్వ్యూలు ఉండవు. మార్కుల జాబితా ఒక్కటే ప్రామాణికం.

పాఠశాలల వారీగా పురస్కార గ్రహీతల వివరాలు

పాఠశాల	ప్రాంతం	విద్యార్థులు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నిజాంపేట్	బాచుపల్లి మండలం	13
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్లంపేట	దుండిగల్-గండిమైసమ్మ మండలం	10
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రగతి నగర్	బాచుపల్లి మండలం	10
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాచుపల్లి	బాచుపల్లి మండలం	7
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నయాబజార్	బడీచౌడి, కోఠి	3
మొత్తం	**5 పాఠశాలలు**	**43**

పురస్కార మొత్తాన్ని విద్యార్థుల పేరిట డిమాండ్ డ్రాఫ్ట్‌ల (DD) రూపంలో, ఉన్నత విద్య కోసం అందజేస్తారు.

ట్రస్ట్ చైర్మన్ **శ్రీ నరేంద్ర కుమార్ కామరాజు** గారు స్వయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. హైదరాబాద్‌లోని నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి, జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. అనంతరం ప్రణీత్ గ్రూప్‌ను స్థాపించారు. ఈ ఏడాది పురస్కారాలు అందుకుంటున్న **43 మందిలో ముగ్గురు** ఆయన చదివిన అదే నయాబజార్ పాఠశాల విద్యార్థులే.

గత ఐదేళ్లుగా ట్రస్ట్ ద్వారా హైదరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన **వేలాది మంది** విద్యార్థులకు క్రీడా దుస్తులు, స్కూల్ బ్యాగులు, బూట్లు, సాక్సులు అందిస్తున్నారు. ఉన్నత విద్య కోసం సుమారు **300 మంది** విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించగా, వారిలో **65 మందికి** ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. మహిళలకు, సంప్రదాయ వృత్తుల కుటుంబాలకు కుట్టు మిషన్లు, గ్రైండర్లు, చిన్న వ్యాపార ఏర్పాట్లు, దివ్యాంగులకు సహాయక పరికరాలు కూడా ట్రస్ట్ అందిస్తోంది.

> “ప్రభుత్వ బడిలో చదివే పిల్లలు ఎవరికీ తీసిపోరు. వాళ్లకు కావలసింది ప్రోత్సాహం, ఆ ప్రోత్సాహం సకాలంలో అందాలి. ఈ **43 మంది** సాధించిన మార్కులు వాళ్ల కష్టానికి నిదర్శనం. వాళ్ల చదువు ఇక్కడితో ఆగకూడదన్నదే మా ఆకాంక్ష.”
>
> — శ్రీ నరేంద్ర కుమార్ కామరాజు, చైర్మన్, కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్

మీడియా సంప్రదింపులకు: నరసింహ శాస్త్రి | +91 99853 03333
కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్, మల్లంపేట, హైదరాబాద్

KAMARAJU ANNAPURNAMMA CHARITABLE TRUST
MALLAMPET, HYDERABAD

PRESS RELEASE | HYDERABAD | 06 NOVEMBER 2026

Rs 21.50 Lakh in Merit Awards for 43 Government School Students Who Scored 500 and Above in SSC

Presentation on 10 November at Zilla Parishat High School, Nizampet
Dr. E. Naveen Nicolas, I.A.S., Director of School Education, to be Chief Guest

Hyderabad, 6 November 2026: Kamaraju Annapurnamma Charitable Trust will present merit awards of **Rs 50,000 each**, totalling **Rs 21,50,000**, to 43 government school students who secured 500 marks and above out of 600 in the Class X (SSC) Public Examinations of 2025-26. The ceremony will be held at **Zilla Parishat High School - 1, Nizampet, on Tuesday, 10 November 2026 at 2:00 PM**.

Dr. E. Naveen Nicolas, I.A.S., Director of School Education and State Project Director, Samagra Shiksha, Telangana, will be the Chief Guest and will present the awards to the students. The programme is being held under the Trust's Chairman, **Shri Narendra Kumar Kamaraju (NKK)**.

At the start of the academic year the Trust announced an award at the five Government schools listed below: every student of these five schools who secured 500 marks or above out of 600 in the SSC Public Examinations would receive **Rs 50,000** towards further education. The announcement was put up on the premises of each of the five schools before the examinations were written. No application, no recommendation and no interview. The marks memorandum alone was the qualification.

School-wise break-up of awardees

School	Area	Students
ZPHS Nizampet	Bachupally Mandal	**13**
ZPHS Mallampet	Dundigal-Gandimaisamma Mandal	**10**
ZPHS Pragati Nagar	Bachupally Mandal	**10**
ZPHS Bachupally	Bachupally Mandal	**7**
GHS Nayabazar	Badichowdi, Koti	**3**
Total	**5 schools**	**43**

Awards are presented as demand drafts (DDs) drawn in each student's own name, for further education.

A government school alumnus himself, the Trust's Chairman **Shri Narendra Kumar Kamaraju** studied at Government High School, Nayabazar, before completing his engineering at JNTU Hyderabad, and went on to found Praneeth Group. **Three of this year's 43 awardees** are from that same Nayabazar school.

Over the past five years the Trust has provided sports uniforms, school bags, shoes and socks to **thousands of students** across government schools in Hyderabad. It has supported the higher education of about **300 students**, of whom **65** are being carried forward this year, and assists women and families in traditional trades with sewing machines, grinders and small business set-ups, along with assistive aids for persons with disabilities.

> “Children studying in government schools are second to none. What they need is encouragement, and it has to reach them at the right time. The marks these **43 students** have earned are proof of their own hard work. Our hope is simply that their education does not stop here.”
>
> — **Shri Narendra Kumar Kamaraju, Chairman, Kamaraju Annapurnamma Charitable Trust**

Media Contact: Narasimha Shastry | +91 99853 03333
Kamaraju Annapurnamma Charitable Trust, Mallampet, Hyderabad